సాక్షి మహబూబాబాద్

ఆదివారం । 23 । ఫిబ్రవరి । 2025



ఆపద వేళ..అందుకో సాయం

రోడ్డు ప్రమాదంలో గాయపడినా.. చనిపో యినా బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం హిట్ అండ్ రన్ పథకం అమలు చేస్తోంది. - 8లో▸



వీరాపూర్‌కు మళ్లిన పులి..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని వీరాపూర్ అటవీ ప్రాంతానికి పులి వచ్చినట్లు అధికారులు భావిస్తున్నారు. - 8లో▸



వాతావరణం

జిల్లాలో ఉదయం వాతావరణం ఆహ్లాదకరంగా ఉంటుంది. మధ్యాహ్నం ఎండ తీవ్రతతో కాస్త ఉక్కపోత ఉంటుంది. సాయంత్రం సాధారణంగా ఉంటుంది.



ఆదివారం ఇల్లాలికి సాయం

ఒక్క రోజు విశ్రాంతి ఇస్తే ఆనందమే

వర్క్ షేరింగ్.. హ్యాపీనెస్ లోడింగ్

- వారంలో ఈ ఒక్కరోజు ఇంటి పనుల్లో మగవాళ్లు
- ఇల్లాలికి ఉపశమనం.. ఇద్దరి మధ్య బలమైన బంధం
- దాంపత్య జీవితంలో సామరస్యం

ఉదయం లేచింది మొదలు.. టీ పెట్టివ్వడం నుంచి కూరగాయలు కోయడం, వంట చేయడం. బట్టలు ఆరేయడం.. ఆరేసినవి మడత బెట్టడం. ఇంటిని సర్దడం.. పిల్లలకు స్నానాలు చేయించడం. వారిని చదివించడం.. ఇలా చూడడానికి అన్నీ చిన్న పనులే.. కానీ అవే ఆమె ముఖాన చిరునవ్వులు మొలిపిస్తాయి. 'ప్రతీ క్షణం నీకోసం నువ్వు.. వారానికి ఒక్కరోజు నీ ఇల్లాలికి ఇవ్వు' అన్నట్లు ఆదివారం 'ఇల్లాలి'కి ఇంటి పనుల్లో సాయమందించాల్సిన అవసరం ఉంది. గంపెడు బాధ్యతలతో ఇంటి బండిని నడిపే ఆమెకు వారంలో ఒక్కరోజైనా విశ్రాంతి కావాలంటున్నారు.. ఆదివారం ఇంటి, వంట పనుల్లో పాలు పంచుకుంటే అనుబంధం మరింత పెరిగే అవకాశమూ ఉంది.

- హన్మకొండ కల్చరల్

నవ్వులు విరియాలంటే..

ఆమె ఆరోగ్యవంతురాలైతే.. ఇంటిల్లిపాదికీ ఆరోగ్యమే. కుటుంబం సక్రమంగా నడవడానికి ఆమే ప్రధాన కారణం. అలాంటి ఇల్లాలికి వారంలో ఒక్కరోజైనా విశ్రాంతి కావాలి. వారాంతంలో భార్య చేసే ఇంటి పనుల్లో ఓ చెయ్యి వేస్తే ఆ ఇంట్లో ఆనందం వెల్లివిరుస్తుంది. ఆమెకూ విశ్రాంతి దొరుకుతుంది. ఉదయం లేచింది మొదలు.. టీ పెట్టివ్వడం నుంచి కూరగాయలు కోయడం, వంట చేయడం. బట్టలు ఆరేయడం.. ఆరేసినవి మడత బెట్టడం. ఇంటిని సర్దడం.. పిల్లలకు స్నానాలు చేయించడం. వారిని చదివించడం.. ఇలా చూడడానికి అన్నీ చిన్న పనులే.. కానీ అవే ఆమె ముఖాన చిరునవ్వులు మొలిపిస్తాయి.



ఏమి చేయొచ్చంటే..

- ఇంట్లోని దుమ్ము దులపడం, వాక్యూమింగ్ చేయడం, నేలలను తుడవడం, బాత్రూం శుభ్రపరచడం, వంటగది శుభ్రపరచడం (పాత్రలు, కౌంటర్‌టాప్‌లు), కూరగాయలు కోయడం, భోజనం తయారీ, దుస్తులు ఉతికి ఆరబెట్టడం, ఆరాక మడతబెట్టడం, అవసరమైనప్పుడు ఇస్త్రీ చేయడం.

పిల్లల సంరక్షణలో ఇలా..

- ఆ రోజు పిల్లలకు కూడా సెలవుదినం కావడం వల్ల స్నానం చేయించి దుస్తులు ధరింపజేయాలి.
- హోంవర్క్‌లో సహాయం చేయడం, ఆ రోజు పాఠశాలలో ఏదైనా కార్యక్రమం ఉన్నా హాజరు కావడం.
- ఇంటి ఆవరణలో పెరిగిన పిచ్చిమొక్కలను తొలగించడం, పచ్చిక కోయడం, తోటపని చేయడం.





భాగస్వామికి విశ్రాంతినివ్వాలి..

నిత్యం పని ఒత్తిడిలో బిజీగా ఉండే భార్యకు వారాంతపు సెలవు దినంలో విశ్రాంతినివ్వాలి. ఇలా చేయడం వల్ల జీవితభాగస్వామి మానసిక ఒత్తిడికి దూరమవుతుంది. వారాంతపు సెలవు దినంలో ఇంటిపని, గార్డెనింగ్, ఇంటి శుభ్రతలో నిమగ్నమవుతుంటాను. నేనే స్వయంగా పిల్లలకు ఇష్టమైన, ఆరోగ్యకరమైన వంటలు చేసి వడ్డిస్తాను. పిల్లలకు అవసరమైన వస్తువులు కొనిస్తాను. సంతోషంగా గడుపుతాను.

- డాక్టర్ జీఆర్ శరవణభవ, ప్రొఫెసర్, హెడ్ ఫార్మ్ డీ, వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీ, హనుమకొండ



ఆదివారం ప్రత్యేకమైన వంటలు చేస్తారు...

నా భర్త ఉద్యోగరీత్యా ఉదయమే వెళ్తారు. ఆదివారం సెలవు కావడంతో నాకు సహాయంగా ఉంటారు. కూరగాయలు తరగడం, బట్టలు ఉతికితే ఆరేయడం, వంటగదిని శుభ్రం చేయడం వంటి పనులు చేస్తారు. మా బాబుకు ఇష్టమైన చికెన్ బిర్యానీ చేసి స్వయంగా వడ్డిస్తారు. **- సీత స్వప్న, పోచమ్మకుంట, హనుమకొండ**



ఇంటి పనుల్లో సాయంగా ఉంటాను..

నా జీవితభాగస్వామితో కలిసి ఉదయమే దేవతారాధన చేస్తాను. అనంతరం మార్కెట్‌కు వెళ్లి కూరగాయలు, నిత్యవసర సరుకులు అందిస్తాను. నా భార్యకు ప్రతీ పనిలోనూ సాయంగా ఉంటాను. వారాంతంలో రుచికరమైన భోజనం సిద్ధం చేసుకొని హైదరాబాద్‌లో ఉన్న మా పిల్లల వద్దకు వెళ్తాం.

- మునుగోటి రమేశ్, వరంగల్

కలిగే ప్రయోజనాలు

ఇల్లాలిపై ప్రేమను చూపడంలో అతను ఇంటిపనుల్లో చేసే సహాయం కీలకం. ప్రతి పనిని భారంగా తీసుకోకుండా చేస్తున్నప్పుడు భర్త తనను ఎంతగా ప్రేమిస్తున్నాడో, పట్టించుకున్నాడో భార్య అర్థం చేసుకుంటుంది. ఒకరినొకరు బాగా అర్థం చేసుకునేందుకు దోహద పడుతుంది.

- భర్త తన కష్టాలను మోస్తున్నాడని, తనకు వెన్నుదన్నుగా నిలుస్తున్నాడని నమ్మకం ఏర్పడుతుంది.
- ఇంట్లో భార్యాభర్తల మధ్య కొన్ని అపార్థాలు ఉంటాయి. కుటుంబ పరిస్థితులు, సంఘటనలతో ఇవి తలెత్తుతుంటాయి. వంట చేయడం, దుస్తులు ఉతికి ఆరబెట్టడం వంటి కొన్ని పనులు కలిసి చేయడం వల్ల ఇద్దరి మధ్య మనస్పర్థలు తొలగిపోయే అవకాశం ఉంది.
- ఇంటిపని మహిళలకే పరిమితమనే భావన నెలకొంది. కానీ, భార్యాభర్తలు ఇంటిపనులు పంచుకోవడం వల్ల దాంపత్యంలో సామరస్యం పెరుగుతుంది.
- పనులను షేర్ చేసుకున్నప్పుడు త్వరగా పూర్తవుతాయి. మిగిలిన సమయంలో కూర్చుని కబుర్లు చెప్పుకోవచ్చు. ఒకరి అభిప్రాయాలు మరొకరు పంచుకోవచ్చు. అప్పుడు ఒకరి అభిప్రాయాన్ని మరొకరు గౌరవించడం ప్రారంభిస్తారు.

న్యూస్‌రీల్

రైల్వేగేటు 6నెలల పాటు మూసివేత



గార్ల: గార్ల – డోర్నకల్ మధ్యలోని రైల్వేగేటు నేటి నుంచి 6 నెలలపాటు మూసివేస్తున్నట్లు రైల్వే ఉన్నతాధికారులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ రైల్వేగేటు ప్రాంతంలో అండర్‌బ్రిడ్జి, సీతారామ ప్రాజెక్ట్ కాలువను నిర్మిస్తున్నందున మూసివేస్తున్నట్లు తెలిపారు. ఈ రహదారి గుండా ఖమ్మం, మహబూబాబాద్ వెళ్లే వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాన్ని ఎంచుకోవాలని కోరారు.


జాతీయ లోక్ అదాలత్‌తో కేసుల పరిష్కారం

- జూనియర్ సివిల్ కోర్టు జడ్జి సరిత



తొర్రూరు: జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా చూడాలని తొర్రూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మట్ట సరిత అన్నారు. జాతీయ లోక్ అదాలత్‌పై శనివారం డివిజన్ కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టులో పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సరిత మాట్లాడుతూ మార్చి 8న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నామని, తొర్రూరు కోర్టు పరిధిలో కేసులు నమోదై వ్యాజ్యం నడుస్తున్న సివిల్, క్రిమినల్, చెల్లని చెక్కులు, ప్రమాదాలకు సంబంధించిన కేసులు ఎక్కువగా పరిష్కారమయ్యేందుకు చొరవ చూపాలన్నారు. లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారమైతే మళ్లీ అప్పీలుకు వెళ్లే అవకాశము ఉండదన్నారు. పోలీస్ స్టేషన్ల పరిధిలోని కేసులపై కక్షిదారులతో చర్చించి పరిష్కారమయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ కృష్ణ కిషోర్, సీఐలు గణేష్, రాజ్‌కుమార్, ఎస్సైలు పాల్గొన్నారు.

వీరభద్రుడి కల్యాణ వేదిక సిద్ధం



కురవి: మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 25వ తేదీన ప్రారంభం కానుండగా మహాశివరాత్రి సందర్భంగా 26న రాత్రి స్వామివారి కల్యాణ మహోత్సవానికి వేదికను శనివారం సిద్ధం చేశారు. వేదికతోపాటు భక్తులు బారీకేడ్లను ఏర్పాటు చేశారు. వీరభద్రస్వామి ఆలయం నుంచి కల్యాణ వేదిక వరకు కలకత్తా పెండల్స్ ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఆలయం, సత్రాలకు రంగులు వేశారు. విద్యుత్ దీపాలను అలంకరించారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

- డీఈఓ రవీందర్‌రెడ్డి



గార్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలిస్తున్న డీఈఓ రవీందర్‌రెడ్డి

గార్ల: ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ, పదో తరగతిలో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించేందుకు కృషిచేయాలని డీఈఓ రవీందర్ రెడ్డి ఆదేశించారు. గార్లలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలను ఆయన శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు. కొత్త మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కస్తూర్బాగాంధీ పాఠశాల హెచ్‌ఎంను ఆదేశించారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఇప్పటి నుంచే ఉపాధ్యాయులు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. తరగతి గదుల్లో టీవీల ద్వారా బోధిస్తే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందన్నారు. సీఎంఓ ఆజాద్ చంద్రశేఖర్, హెచ్‌ఎంలు శివ, సుందర్‌కుమార్, ఉషారాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు పరీక్షలు సిద్ధం కావాలి

డోర్నకల్: త్వరలో టెన్త్, ఇంటర్ వార్షిక పరీక్షలు ఉన్నందున విద్యార్థులు అన్నివిధాలా సిద్ధం కావాలని డీఈఓ రవీందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిలుకోడు శివారు మోడల్ స్కూల్‌లో శనివారం నిర్వహించిన వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా మోడల్ స్కూళ్లలో విద్యాబోధన జరుగుతుండడం అభినందనీయమన్నారు. డోర్నకల్ మోడల్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్ విద్యార్థులు ప్రతీ సంవత్సరం జిల్లాస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు. మోడల్ స్కూల్ విద్యార్థులు విద్యతోపాటు క్రీడలు, ప్రతిభా పరీక్షలు, సాంస్కృతిక పోటీల్లో ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ చదువుకున్న వారు ఉన్నతస్థానాల్లో ఉన్నారని తెలిపారు. విద్యార్థులు ఏకాగ్రతతో పరీక్షలు సిద్ధంగా ఉండాలని సూచించారు. వార్షికోత్సవ వేడుకల్లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఎంఓ చంద్రశేఖర్ ఆజాద్, ఎంఈఓ ఆంగోత్ లక్ష్మా, చిలుకోడు, మన్నెగూడెం హెచ్‌ఎంలు వీరభద్రరావ్, వి.సుధాకర్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ



మహబూబాబాద్ రూరల్: 'కార్డుపై రెండు బస్తాలే..' శీర్షికన సొసైటీల వద్ద యూరియా కోసం రైతుల పడిగాపుల అంశంపై సాక్షి దినపత్రికలో శనివారం ప్రచురితమైన కథనానికి సంబంధిత అధికారులు స్పందించారు. కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల ఎరువుల షాపుల్లో తనిఖీలు నిర్వహించి నివేదికలు అందజేయాలని సంబంధిత మండల వ్యవసాయ అధికారులకు సూచించారు. ఇందులో భాగంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పలు ఎరువుల దుకాణాల్లో మండల వ్యవసాయ అధికారి నారెడ్డి తిరుపతిరెడ్డి శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ప్రస్తుతం యూరియా నిల్వలు ఎంత మేరకు ఉన్నాయి.. రాబోయే 15 రోజులకు ఎంత యూరియా అవసరం ఉంటుందనే విషయాలను అంచనా వేసి ఉన్నత అధికారులకు తెలియజేశారు. యాసంగిలో సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న పంటలకు ఎరువులు సరిపడా ఉన్నాయని వెల్లడించారు. ఎరువుల డీలర్లు రైతులకు ఎమ్మార్పీ ధరలకే బిల్లుల ఇచ్చి ఈ పాస్ మిషన్ ద్వారా నమోదు చేసి యూరియా విక్రయించాలన్నారు. పంటల సాగు విషయంలో రైతులు ఎక్కువ మొత్తంలో యూరియా, రసాయనిక ఎరువులు వాడొద్దని సూచించారు. యూరియా అధికంగా వినియోగించడం వల్ల భూసారం దెబ్బతిని పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు.



ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో తనిఖీ చేస్తున్న ఏఓ తిరుపతిరెడ్డి

పనిచేసే ఇంటికే కన్నం

- చోరీకి పాల్పడిన పని మనిషి
- ఆరుగురి అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ తిరుపతిరావు



వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ తిరుపతిరావు

మహబూబాబాద్ రూరల్ : ఓ మహిళ పని చేసే ఇంటికే కన్నం వేసింది. బంగారు ఆభరణాలు, నగదు చోరీకి పాల్పడింది. జిల్లా కేంద్రంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతిరావు శనివారం రాత్రి టౌన్ పోలీసు స్టేషన్‌లో వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. మానుకోట పాతశివాలయం సమీపంలో నివాసముండే పరకాల సుశీల తన ఇంటిలో చోరీ జరిగిందని ఈనెల 5వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేసింది. టౌన్ సీఐ దేవేందర్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో చోరీ జరిగిన కొద్దిరోజుల తర్వాత నుంచి సుశీల ఇంట్లో పనిచేసే బానోత్ సుగుణ పనికిరావడం మానేసిందని తెలుసుకుని ఆమెను అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో చోరీ చేసినట్లు ఒప్పుకుంది. సుగుణ.. ఇళ్లలో పని చేయడానికి వచ్చిపోయే క్రమంలో గిరిప్రసాద్ నగర్‌కు చెందిన ఉప్పలి నవీన్ అనే వ్యక్తితో పరిచయం పెరిగింది. అదేసమయంలో నవీన్ ఆటో కొనడానికి డబ్బుల కోసం ప్రయత్నిస్తున్నట్లు సుగుణకు చెప్పాడు. దీంతో ఇద్దరు ప్లాన్ చేసి సుశీల ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. చోరీ చేసిన ఆభరణాలను బంగారం తయారు చేసే జాజురియ సంతోశ్ వద్ద కరిగించి, అమ్మిపెట్టమని కోరారు. సంతోశ్ తనకు వరుసకు బావ అయిన ఠాకూర్ శంకర్ సింగ్‌కు విషయం తెలిపాడు. ఎఫ్‌ఆర్‌ఓ సెంటర్ వద్ద ఉన్న అడానియ సంతోశ్‌కు రూ.5.10 లక్షలకు విక్రయించి, కొంత కమిషన్ ఇద్దరు తీసుకుని, రూ.4.20 లక్షలను నవీన్, సుగుణకు అప్పజెప్పారు. నవీన్ ఆటో కొనుక్కోడానికి రూ.1.05 లక్షలను తనకు పరిచయమున్న గుమ్ముడూరుకు చెందిన శాకుల శివమణి వద్ద దాచిపెట్టాడు. చోరీ చేసిన వస్తువుల్లోంచి బంగారపు రింగు ఇస్తానని ఇవ్వకపోయేసరికి శివమణి తనవద్ద దాచిన డబ్బులు వాడుకున్నాడు. విచారణ అనంతరం 7 తులాల కరిగించిన బంగారం, 10 గ్రాముల బంగారపు రింగు, రూ.1.50 లక్షల నగదు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని, సుగుణ, నవీన్, సంతోశ్, శంకర్ సింగ్, సంతోశ్, శివమణిని అరెస్ట్ చేశారు. డీఎస్పీ తిరుపతిరావు, టౌన్ సీఐ దేవేందర్, క్రైమ్ ఎస్సై వెంకటేశ్వర్లు, క్రైమ్ పార్టీ సిబ్బంది రుద్రయ్య, సుధీర్, నాగరాజును ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ అభినందించారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

- అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో



మహబూబాబాద్: పారిశుద్ధ్య సిబ్బందితో మాట్లాడుతున్న లెనిన్ వత్సల్ టొప్పో



గూడూరు: విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న అడిషనల్ కలెక్టర్

మహబూబాబాద్: అధికారులు, సిబ్బంది పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ లెనిన్ వత్సల్ టొప్పో ఆదేశించారు. మానుకోట మున్సిపల్ పరిధిలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, సిగ్నల్ కాలనీ సమీపంలోని డంపింగ్ యార్డులోని బయోమైనింగ్ పనులను శనివారం ఆయన పరిశీలించి, మాట్లాడారు. అధికారులు ప్రతి రోజు పనులను పర్యవేక్షించాలన్నారు. తాగునీటి సరఫరా విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని వేసవి నేపథ్యంలో తగు చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నోముల రవీందర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, పర్యావరణ అధికారి గుజ్జు క్రాంతి, రాజేశ్ పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే కఠిన చర్యలు

గూడూరు: ప్రతీ ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో అన్నారు. మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర, బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలతోపాటు మహాత్మా జ్యోతి బాపూలే బీసీ వెల్ఫేర్ గురుకులాన్ని శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉదయం తయారు చేసిన వంటకాలు, స్టోర్ గదులను పరిశీలించారు. అనంతరం విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వీరస్వామి, ఎంపీఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

వంద శాతం ఫలితాలు సాధించాలి

మహబూబాబాద్ అర్బన్: గురుకుల పాఠశాల పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేందుకు అధికారులు, ప్రిన్సిపాళ్లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పో అన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా..? పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా..? అని అడిగి తెలుసుకున్నారు. వంట గదులు, డైనింగ్ హాల్, నిత్యావసర సరుకులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు షెడ్యూల్ ప్రకారం విద్య, వైద్యం అందించాలని తెలిపారు.

బాబా వేషంలో వచ్చి చోరీ..

పెద్దవంగర: బాబా వేషంలో వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఓ మహిళను నమ్మించి చోరీకి పాల్పడిన అంశం స్థానికంగా సోషల్ మీడియాలో శనివారం వైరల్‌గా మారింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు మండలంలోని ఉప్పరగూడేనికి బాబా వేషంలో వచ్చారు. గ్రామంలో గంగాదరి భద్రమ్మ కూతురు శోభ వద్దకు వచ్చి పూజలు చేస్తే మంచి జరుగుతుందని నమ్మబలికారు. ఆమెపై విభూది చల్లి స్పృహ కోల్పోయేలా చేసి, చెవి కమ్మలు, మాటీలతోపాటు రూ.వేయి అపహరించారు. కాగా, బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు.



మహిళను మోసగించిన బురిడి బాబాలు

యాసంగిలో వెదజల్లే పద్ధతిలో వరిసాగు మేలు

కురవి: యాసంగిలో వరి పంటను నేరుగా విత్తుకోవడం (వెదజల్లే పద్ధతి) ద్వారా సాగు చేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల అన్నారు. శనివారం సీరోలు మండలం కాంపల్లిలో ఆహారభద్రత పథకం కింద సాగు చేస్తున్న వరి పంటను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వెదజల్లే పద్ధతితో ఖర్చు, సమయం ఆదా అవుతుందన్నారు. దొడ్డు రకం గింజలు ఎకరానికి 10నుంచి 12కిలోలు, సన్న రకం గింజలు 8నుంచి 10కేజీల విత్తనాలు సరిపోతాయని వివరించారు. పంట త్వరగా కోతకు వస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ చాయారాజ్, ఏఈఓ సురేష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

యశోద హాస్పిటల్స్

యశోద మెడికల్ సెంటర్

1వ అంతస్థు, జై గోవింద్ కాంప్లెక్స్, ఎస్‌బిఐ పక్కన, నక్కలగుట్ట, హన్మకొండ

సూపర్ స్పెషాలిటీ వైద్యనిపుణులు మీ చేరువలో

ప్రత్యేకతలు	వైద్యులు	తేది - సమయం
[illegible] మానని పుండ్లు, రొమ్ములో కణుతులు, గర్భసంచి క్యాన్సర్, థైరాయిడ్ క్యాన్సర్, జీర్ణకోశ క్యాన్సర్, రెక్టమ్ క్యాన్సర్, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్	[illegible] MD, DM (Medical Oncology), MRCP-UK (Medical Oncology) ...	22-02-2025 4వ శనివారం ఉదయం10 గం. నుండి మధ్యాహ్నం 3 గం. వరకు
[illegible]	[illegible] MBBS, MD, DM (NIMS)	25-02-2025 4వ మంగళవారం ఉదయం10 గం. నుండి మధ్యాహ్నం 3 గం. వరకు
[illegible] ప్లేట్‌లెట్స్ సంఖ్య తగ్గడం పెరగడం, బ్లడ్ క్యాన్సర్, లింఫోమా, మైలోమా, రక్తహీనత, రక్త సంబంధిత వ్యాధులు అన్ని రకాల బ్లడ్ క్యాన్సర్ సంబంధిత వ్యాధులు	[illegible]	
[illegible] మోకాళ్ళు, తుంటి, మోచేయి, కీళ్ళ మార్పిడి, మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	[illegible] MBBS, D.Ortho, DNB (Ortho), FARS, Fellowship in Arthroscopy	
[illegible] మానని పుండ్లు, రొమ్ములో కణుతులు, గర్భసంచి క్యాన్సర్, థైరాయిడ్ క్యాన్సర్, జీర్ణకోశ క్యాన్సర్, రెక్టమ్ క్యాన్సర్, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్	[illegible] MS (General Surgery), MCh (Surgical Oncology), DNB (Surgical Oncology)	26-02-2025 4వ బుధవారం ఉదయం10 గం. నుండి మధ్యాహ్నం 3 గం. వరకు
[illegible] మోకాళ్ళు, తుంటి, మోచేయి, కీళ్ళ మార్పిడి, మరియు ఎముకల సంబంధిత వ్యాధులు	[illegible]	27-02-2025 4వ గురువారం ఉదయం10 గం. నుండి మధ్యాహ్నం 3 గం. వరకు
[illegible]	[illegible]	28-02-2025 4వ శుక్రవారం ఉదయం10 గం. నుండి మధ్యాహ్నం 3 గం. వరకు
[illegible]	[illegible] MD, FCCP, FAPSR (Pulmonology)	
[illegible]	[illegible] MD, DNB (Medical Gastro)	

అపాయింట్‌మెంట్ కొరకు: 0870 - 2427777 | 2447778 | 2447779 | 707 570 4542

క్లుప్తంగా

నిర్మాణ రంగంలో 'భారతి సిమెంట్‌' రారాజు

● వరంగల్‌ జోన్‌ మేనేజర్‌ శివకుమార్‌



ఉచిత బీమా బాండ్లు అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

వర్ధన్నపేట: నిర్మాణ రంగంలో 'భారతి సిమెంట్‌' రారాజుగా ఉందని, ఇందులో భాగంగా అల్ట్రాఫాస్ట్‌ సిమెంట్‌ను తెలంగాణలో విడుదల చేసిందని వరంగల్‌ జోన్‌ మేనేజర్‌ శివకుమార్‌ అన్నారు. శనివారం వర్ధన్నపేట పట్టణంలోని మహేశ్వర ఏజెన్సీస్‌లో తాపీ మేస్త్రీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్‌ జోన్‌ మేనేజర్‌ శివకుమార్‌, టెక్నికల్‌ ఇంజనీర్‌ సాగర్‌రెడ్డి, మార్కెటింగ్‌ అధికారి రజనీకాంత్‌ మాట్లాడుతూ మార్కెట్‌లో లభించే ఇతర సిమెంట్‌తో పోలిస్తే భారతి అల్ట్రాఫాస్ట్‌తో నిర్మాణ ప్రక్రియ వేగంగా పూర్తవుతుందన్నారు. ముఖ్యంగా స్లాబులు, పిల్లర్లు, బ్రిడ్జిలు, రహదారుల నిర్మాణాలకు అల్ట్రాఫాస్ట్‌ సరైన ఎంపిక అన్నారు. భారతి సిమెంట్‌ వేరే సిమెంట్‌తో పోల్చుకుంటే మూడు రేట్లు మెరుగైందన్నారు. సిమెంట్‌ తయారీలో జర్మనీ టెక్నాలజీ, రోబోటిక్‌ ల్యాబ్‌, టాంపరింగ్‌ ప్రూఫ్‌ బ్యాగ్‌ ఉపయోగిస్తారన్నారు. భారతి సిమెంట్‌ వినియోగదారులకు ఉచిత సాంకేతిక సాయం అందజేస్తామన్నారు. స్లాబ్‌ కాంక్రీట్‌ సమయంలో నిపుణులైన భారతి సిమెంట్‌ ఇంజనీర్లు సైట్‌ వద్దకే వచ్చి సాయపడతారన్నారు. మార్కెట్లో లభించే ఇతర సిమెంట్లతో పోలిస్తే భారతి అల్ట్రాఫాస్ట్‌ బలం అధికంగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 60 మంది తాపీ మేస్త్రీలకు రూ. లక్ష ఉచిత బీమా బాండ్లు అందజేశారు. కార్యక్రమంలో డీలర్‌ కర్ర శ్రీనివాస రెడ్డి, తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు.

ఆర్థిక ఇబ్బందులతో బిల్డర్‌ ఆత్మహత్య



శ్రీనివాస్‌(ఫైల్‌)

చిల్పూరు : ఆర్థిక ఇబ్బందులతో ఓ బిల్డర్‌ ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండలంలోని వెంకటాద్రిపేటలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం .. గ్రామానికి చెందిన నోముల శ్రీనివాస్‌(43) బిల్డర్‌గా పనిచేస్తున్నాడు. శ్రీనివాస్‌కు సుమారు రూ.20లక్షల మేర అప్పు అయ్యింది. అప్పు ఎలా తీర్చాలని కొంతకాలంగా మనస్తాపం చెందుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం మండల కేంద్రంలోని కేటీఆర్‌ పార్క్‌ వద్ద గడ్డిమందు తాగాడు. అనంతరం ఇంటికి చేరుకుని వాంతులు చేసుకుంటుండగా కుటుంబ సభ్యులకు అనుమానం వచ్చి అడగగా విషయం తెలిపాడు. వెంటనే వరంగల్‌ ఎంజీఎం తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతుడికి భార్య రజిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



ఆపద వేళ.. అందుకో సాయం

● రోడ్డు ప్రమాద బాధితులకు వరం.. 'హిట్‌ అండ్‌ రన్‌' పథకం
● అయితే అవగాహన చర్యలు శూన్యం
● బాధితులకు దూరమైన స్కీమ్‌



సాక్షి మీ కోసం

ఖిలా వరంగల్‌ : రోడ్డు ప్రమాదంలో గాయపడినా.. చనిపోయినా బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వం 'హిట్‌ అండ్‌ రన్‌' పథకం అమలు చేస్తోంది. ఏప్రిల్‌ 2022 నుంచి అమలులోకి వచ్చిన ఈ కొత్త మోటార్‌ యాక్సిడెంట్‌ పరిహార పథకం -2022 ప్రకారం బాధితులకు పరిహారం చెల్లిస్తూ భరోసా కల్పిస్తోంది. అయితే ఈ పథకంపై అవగాహన లేకపోవడంతో బాధితులు ఉపయోగించుకోవడం లేదు. గుర్తుతెలియని వాహనాలు ఢీకొని రోడ్డుపై వెళ్తున్న వ్యక్తి చనిపోతే 'హిట్‌ అండ్‌ రన్‌' పథకం ద్వారా మృతుడి కుటుంబానికి రూ.2 లక్షలు, ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చేరితే చికిత్స నిమిత్తం రూ.50 వేలు ఆర్థిక సాయం చేస్తుంది.

పరిహారం ఎలా క్లెయిమ్‌ చేయాలి?

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి, మృతుడి కుటుంబ సభ్యులు 'హిట్‌ అండ్‌ రన్‌' పథకం పరిహారం పొందాలంటే దీనికి సంబంధించి నాలుగు దరఖాస్తు ఫామ్‌లు నింపాల్సి ఉంటుంది. ఆ దరఖాస్తును బాధితుడు స్వయంగా లేదా బాధితుడిపై ఆధారపడిన వ్యక్తి.. సంబంధిత ప్రమాదం జరిగిన జిల్లా క్లెయిమ్స్‌ సెటిల్‌మెంట్‌ కమిషనర్‌కు సమర్పించాలి. పూర్తి చేసిన ఫార్మాట్లు 1, 4 సహాయక పత్రాలతో పాటు సంబంధిత జిల్లా అధికారులు జనరల్‌ ఇన్సూరెన్స్‌ కౌన్సిల్‌కు పోస్ట్‌ ద్వారా లేదా కౌన్సిల్‌ ప్రత్యేక ఇ-మెయిల్‌ ఐడీ hitaldrunschemeclaims@gicouncil.inకు పంపాలి. విజయవంతమైన దరఖాస్తులకు చెల్లింపులను కౌన్సిల్‌ నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి జమ చేస్తుంది. ఇందులో ఫామ్‌(1),(4) బాధితులు పూరించాల్సి ఉంటుంది. బాధితులు ఫామ్‌-1లో అడిగిన విధంగా వ్యక్తిగత సమాచారంతో పాటు ప్రమాదానికి గురైన చోటు, సమయం, శరీరంపై ఏర్పడిన గాయాల వివరాలను పూరించాలి. ఆ దరఖాస్తుకు ఆధార్‌ కార్డు, బ్యాంకు ఖాతా (ఒక వేళ వ్యక్తి చనిపోతే మృతుడి తల్లిదండ్రులు లేదా భార్య బ్యాంకు ఖాతా) జిరాక్స్‌ పత్రాలు జత చేయాలి. ఆస్పత్రిలో సొంత నగదుతో చికిత్స పొంది, ఆ తర్వాత ఈపథకం కింద రీఫండ్‌ పొందేందుకు ఫామ్‌(4) దరఖాస్తులను తీసుకోవాలి. ఇందులో పూర్తి వివరాలతో పాటు చికిత్స పొందిన ఆస్పత్రి, ఖర్చు రసీదులు, ఎఫ్‌ఐఆర్‌ కాపీ, చనిపోతే పోస్టుమార్టం రిపోర్టు, మరణపత్రం జత చేసి సంబంధిత రెవెన్యూ, పోలీసు అధికారులకు అందజేయాలి. అధికారులు విచారించిన విషయాలను ఫామ్‌(2),ఫామ్‌(3)లో పూరించిన తర్వాత క్లెయిమ్‌ సెటిల్‌మెంట్‌ కమిషనర్‌(సీఎస్‌సీ)కు పంపిస్తారు. దీనిపై క్లెయిమ్స్‌ ఎంక్వైరీ అధికారి విచారణ అనంతరం 15 రోజుల్లో తుది ఉత్తర్వులు ఇచ్చి బాధితుడి ఖాతాల్లో నగదు జమ చేస్తారు.

అవగాహన లేక అందని భరోసా..

'హిట్‌ అండ్‌ రన్‌' పథకం అమలు పోలీస్‌, రెవెన్యూ అధికారులపై ఆధారపడి ఉంటుంది. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోతే ముందు పోలీసులు ప్రమాద స్థలానికి చేరుకుని కేసు నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రమాదానికి గురైన వ్యక్తి చనిపోతే ఆర్డీఓకు ఎఫ్‌ఐఆర్‌ కాపీ, పూర్తి సమాచారాన్ని నివేదిక రూపంలో అందించాలి. సదరు ఆర్డీఓ విచారించి ప్రమాదంలో గాయపడిన లేదా చనిపోయింది ఎవరనే విషయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి ఆ నివేదికను కలెక్టర్‌కు ఇవ్వాల్సి ఉంటుంది. ఆ తర్వాత కలెక్టర్‌ పరిశీలించి ఫైనల్‌ చేసి బాధితుడు చనిపోతే రూ.2లక్షలు, గాయాలపాలైతే చికిత్స నిమిత్తం రూ .50వేలు అందజేయాలి. కానీ ఈపథకం ప్రారంభించి మూడేళ్లు కావొస్తున్నా పోలీసు, రెవెన్యూ శాఖలు అవగాహన కల్పించకపోవడంతో బాధిత కుటుంబాలకు భరోసా అందడం లేదు.

పాపం పసికందులు

నిద్రలోనే కన్నుమూసిన కవలలు

● డబ్బా పాలే కారణమంటున్న తల్లి
● గణపురం మండలం నగరంపల్లిలో ఘటన



పిల్లలకు తాగించిన పాల డబ్బాను చూపుతున్న తల్లి లాస్య



కవల పిల్లల మృతదేహాలు

గణపురం : ముక్కు పచ్చలారని ఇద్దరు కవలలు నిద్రలోనే కన్నుమూశారు.. జయశంకర్‌ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం నగరంపల్లిలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. గణపురం మండలం గొల్లపల్లికి చెందిన మర్రి లాస్యశ్రీ, అశోక్‌ దంపతులకు రెండో సంతానంగా ఒక బాబు, ఒక పాప కవల పిల్లలు జన్మించారు. లాస్య నగరంపల్లిలోని తల్లిగారింటి వద్ద నాలుగు నెలలుగా ఉంటోంది. శనివారం మధ్యాహ్నం లాస్య పిల్లలకు డబ్బా పాలు తాగించి పడుకోబెట్టింది. కొద్ది సేపటి తర్వాత వారిని చూడగా ముక్కుల నుంచి నురగ రావడాన్ని గమనించి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వంద పడకల ఆస్పత్రికి తరలిరచగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.న్యూట్రీసియా కంపెనీకి చెందిన 'డెక్సోలాక్‌' డబ్బా పాల వల్లే తమ పిల్లలు మృతి చెందినట్లు లాస్య ఆరోపిస్తోంది. పాల డబ్బాకు ఎక్స్‌పైరీ డేట్‌ ఈ ఏడాది డిసెంబర్‌ వరకు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు గణపురం ఎస్సై రేఖ అశోక్‌ తెలిపారు. పిల్లల మృతదేహాలకు వైద్యపరీక్షలు నిర్వహించిన తరువాతే మృతికి కారణాలు తెలుస్తాయని ఆయన వివరించారు.

సీసీఐ కొనుగోళ్లు షురూ

వరంగల్‌: సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన సీసీఐ కొనుగోళ్లు గురువారం నుంచి ప్రారంభమైనట్లు వరంగల్‌ మార్కెట్‌ ఉన్నత కార్యదర్శి జి.రెడ్డి తెలిపారు. టెంపరరీ రిజిస్ట్రేషన్లలో అవకతవకలు జరిగినందున ప్రస్తుతం రైతుల చేతి ముద్రలతోనే సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తిని కొనుగోలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో రైతులకు వచ్చిన ఓటీపీల ఆధారంగా కొనుగోలు చేసేవారు. టీఆర్‌లలో అవకతవకలు జరుగుతున్నట్లు గుర్తించిన సీసీఐ చేతి ముద్రలతో కొనుగోళ్లు చేసేందుకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. చేతి ముద్రలు సమయంలో అంతరాయం ఏర్పడితే సంబంధిత రైతుల ముఖాలను ఐరిస్‌తో స్కానింగ్‌ చేసి కొనుగోళ్లు చేపడుతామని ఆయన పేర్కొన్నారు. ఈపద్ధతి వల్ల దళారులకు అమ్ముకునేందుకు వీలులేకుండా పోతుందని తెలిపారు.

వీరాపూర్‌కు మళ్లీన పులి..

● ఓ కుంట వద్ద నీరు తాగినట్లు గుర్తించిన అధికారులు



పలుగుల అడవిలో పులి చంపి తిన్న ఎద్దు కళేబరం

కాటారం: కాటారం, మహదేవపూర్‌ రేంజ్‌ పరిధిల్లో పన్నెండు రోజులుగా సంచరిస్తున్న పులి రోజుకు ఓ ప్రాంతంలో ఆనవాళ్లు వదిలేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తుంది. ఈ నెల 10న కాటారం మండలం నస్తూర్‌పల్లి అటవీ ప్రాంతానికి చేరుకున్న పెద్ద పులి.. కాటారం, మహదేవపూర్‌ రేంజ్‌ పరిధిల్లోని పలు అటవీ ప్రాంతాలను చుట్టి వేస్తోంది. మూడు రోజుల క్రితం పల్గుల అటవీ ప్రాంతంలో కనిపించిన పులి.. తాజా శుక్రవారం రాత్రి కాటారం మండలంలోని వీరాపూర్‌ అటవీ ప్రాంతానికి వచ్చినట్లు అధికారులు భావిస్తున్నారు. గాలింపు చర్యల్లో భాగంగా అటవీశాఖ బృందం వీరాపూర్‌ అటవీ ప్రాంతంలోని ఓ కుంట వద్ద పులి నీరు తాగినట్లు పాదముద్రలను (ప్లగ్‌ మార్క్స్‌) గుర్తించారు. అక్కడి నుంచి తిరిగి నస్తూర్‌పల్లి అటవీ ప్రాంతం వైపు వెళ్లినట్లు ఆనవాళ్లు ఉన్నాయని వారు పేర్కొన్నారు. దీంతో అటవీ ప్రాంతానికి సమీపంలో ఉన్న వీరాపూర్‌, ఒడిపిలవంచ, గుమ్మాళ్లపల్లి, నస్తూర్‌పల్లి ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కాగా, కాటారం మండలం గుండ్రాత్‌పల్లిని ఆనుకుని ఉన్న గోదావరి దాటి చెన్నూర్‌ వైపు గల కవ్వాల్‌ రిజర్వ్‌ ఫారెస్ట్‌లోకి చేరుకునేందుకు పులి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. సరైన మార్గం దొరకకపోవడంతో ఇక్కడిక్కడే తచ్చాడుతున్నట్లు పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో రెండు సార్లు ఈ ప్రాంతంలో పులి సంచరించినప్పటికీ ఎప్పుడూ ఇన్ని రోజులు ఉన్న దాఖలాలు లేవని వారు పేర్కొంటున్నారు. కాగా, ఇన్ని రోజులు ఈ ప్రాంతంలో సంచరిస్తున్న పులి ఎలాంటి దాడులకు పాల్పడకపోవడంపై ప్రజలు, అధికారులు ఊపిరి పీల్చుకుంటున్నారు.

ఎద్దును చంపిన పులి

కాళేశ్వరం : మహదేవపూర్‌ మండలం పలుగుల అటవీ ప్రాంతంలో మేతకు వెళ్లిన ఎద్దుపై పెద్దపులి దాడి చేసి చంపి తిన్నది. శనివారం బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 18వ తేదీన తన ఆవులతో పాటు ఎద్దు మేతకు అడవికి వెళ్లాయన్నారు. మేతకు వెళ్లిన గోవుల్లో ఓ ఎద్దు ఇంటికి రాలేదన్నారు. అదే రాత్రి పెద్దపులి అడవిలోకి వచ్చిందని గ్రామస్తులు తెలపడంతో ఆచూకీ కోసం అడవిలోకి వెళ్లలేదని, పులి పలుగుల నుంచి బీరాసాగర్‌, నస్తూర్‌పల్లి అడవిలోకి వెళ్లినట్లు సమాచారం తెలిసిందన్నారు. దీంతో శనివారం తెల్లవారుజాము నుంచి అడవిలో వెతకగా ఎద్దు కళేబరం కనిపించినట్లు తెలిపారు. మృతిచెందిన ఎద్దు విలువ రూ.35వేల వరకు ఉంటుందన్నారు, కాగా, ఎద్దు వెనుక భాగాన్ని పులి పూర్తిగా తిన్నది. పెద్ద పులి సంచారంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. మృతిచెందిన ఎద్దును అటవీశాఖ సిబ్బంది పరిశీలించారు. ఎఫ్‌ఎస్‌ఓ ఆనంద్‌ను వివరణ కోరగా పులి ఎద్దును తిన్నది నిజమే అని, వెటర్నరీ వైద్యులు ఆదివారం వచ్చి పరిశీలిస్తారని తెలిపారు.

పది నిమిషాల్లో ఇంటికి చేరుకునే లోపు..

రైలు ప్రమాదంలో ఉద్యోగి మృతి

● జనగామ రైల్వేస్టేషన్‌లో ఘటన



దుర్గేశ్వరరావు(ఫైల్‌)

జనగామ: విధులు ముగించుకుని బయలుదేరిన ఓ ఉద్యోగి పది నిమిషాల్లో ఇంటికి చేరుకునేవారు. అంతలోనే మృత్యువు రైలు ప్రమాదం రూపంలో కబలించింది. ఈ విషాదకర ఘటన జనగామ రైల్వే స్టేషన్‌లో జరిగింది. రైల్వే హెడ్‌ కానిస్టేబుల్‌ రమణారెడ్డి కథనం ప్రకారం.. రఘునాథపల్లి మండలం వెల్ది గ్రామానికి చెందిన ఎడ్ల దుర్గేశ్వరరావు(44) సికింద్రాబాద్‌ రైలు నిలయంలో సీనియర్‌ అకౌంటెంట్‌ ఆఫీసర్‌గా పని చేస్తున్నారు. 28 ఏళ్ల క్రితమే కుటుంబంతో సహా జిల్లా కేంద్రం గణేశ్‌ స్ట్రీట్‌లో స్థిరపడ్డారు. ఈ క్రమంలో శనివారం విధులు ముగించుకుని సికింద్రాబాద్‌ నుంచి భాగ్యనగర్‌లో జనగామకు బయలు దేరారు. జనగామ రైల్వేస్టేషన్‌లో దిగుతుండగా రైలు కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రైల్వే పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ జిల్లా ప్రభుత్వ జనరల్‌ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్‌ కానిస్టేబుల్‌ తెలిపారు. మృతుడి భార్య ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. దుర్గేశ్వరరావుకు కుమార్తె, కుమారుడు ఉన్నారు.

చంపింది నలుగురు.. సహకరించింది ఆరుగురు

● వీడుతున్న రాజలింగమూర్తి హత్య కేసు మిస్టరీ
● నేడు 8 మంది అరెస్ట్‌ చూపనున్న పోలీసులు
● హైదరాబాద్‌లో కొత్త హరిబాబు అదుపులోకి..
● సహకరించిన మరో ఇద్దరు పరారీలో..

భూపాలపల్లి: సామాజిక కార్యకర్త నాగవెల్లి రాజలింగమూర్తి హత్య కేసు మిస్టరీ నేటితో వీడనుంది. బుధవారం రాత్రి ఆయన దారుణ హత్యకు గురి కాగా, పోలీసులు మూడు రోజుల పాటు దర్యాప్తు చేపట్టి నిందితులను గుర్తించినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. భూపాలపల్లి పట్టణానికి చెందిన నాగవెల్లి రాజలింగమూర్తి(49) ఈ నెల 19న రాత్రి సుమారు 7 గంటల సమయంలో హత్యకు గురైన విషయం తెలిసిందే. పోలీసులు మూడు రోజులు పలువురు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారించగా.. హత్యకు పాల్పడింది, సహకరించింది ఎవరనేది సాక్ష్యాధారాలతో నిర్ధారించుకున్నట్లు సమాచారం.

మారణాయుధాలను చెరువులో పడేసి తప్పించుకునే యత్నం..

ప్రధాన నిందితులుగా ఉన్న నలుగురు రాజలింగమూర్తిని హత్య చేసిన అనంతరం తప్పించుకునేందుకు యత్నించినట్లు తెలుస్తోంది. రెడ్డికాలనీ మలుపు వద్ద హత్య చేసిన తర్వాత ఒక కత్తిని అక్కడే విసిరి, మరో కత్తి, రాడ్డు, రాయిని తమ వెంట ఆటోలో తీసుకెళ్లి భూపాలపల్లి మండలం కొంపెల్లి చెరువులో పడేసినట్లు పోలీసుల విచారణలో నిందితులు వెల్లడించినట్లు సమాచారం. అక్కడి నుంచి పారిపోయేందుకు యత్నించగా ఫోన్‌ కాల్‌ డేటా ఆధారంగా పోలీసులు పట్టుకున్నట్లు తెలుస్తోంది.

హత్యకు పాల్పడింది నలుగురు..

భూపాలపల్లి పీఎస్‌ ఎదుట గల సర్వే నంబర్‌ 319లోని భూమికి సంబంధించి తలెత్తిన వివాదంతోనే రాజలింగమూర్తిని ప్రత్యర్థులు హతమార్చారని పోలీసుల విచారణలో వెల్లడైనట్లు సమాచారం. హత్యకు పాల్పడిన రేణుకుంట్ల సంజీవ్‌, పింగిలి శ్రీమాంత్‌(బబ్లూ), మోరె కుమార్‌, కొ త్తూరి కుమార్‌పై ఎఫ్‌ఐఆర్‌ నమోదు చేసి ఏ-1, ఏ-2, ఏ-3, ఏ-4 గా చేర్చినట్లు సమాచారం.

అలాగే, హత్యకు సహకరించిన మరో ముగ్గురిని పోలీసులు పట్టుకుని పూర్తి స్థాయిలో విచారించగా.. రాజలింగమూర్తి రాకపోకల సమాచారం ఇవ్వడం, నిందితులను తప్పించేందుకు సహకారం అందించామని ఒప్పుకున్నట్లు సమాచారం.

పోలీసుల అదుపులో కొత్త హరిబాబు ?

నిందితుల ఫోన్‌ కాల్‌ డేటా ఆధారంగా భూపాలపల్లి మున్సిపాలిటీ మాజీ వైస్‌ చైర్మన్‌, బీఆర్‌ఎస్‌ నాయకుడు కొత్త హరిబాబును కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. హత్యకు పాల్పడిన నిందితులు.. హరిబాబుతో ఫోన్‌లో మాట్లాడినట్లు పోలీసులు గుర్తించి హైదరాబాద్‌లో ఉన్న అతడిని అదుపులోకి తీసుకుని శనివారం రాత్రి భూపాలపల్లికి తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. కాగా, ఈ హత్య కేసులో సహకరించిన మరో ఇద్దరు పరారీలో ఉన్నట్లు సమాచారం.

నేడు నిందితుల అరెస్ట్‌ చూపించనున్న పోలీసులు..

రాజలింగమూర్తి హత్య కేసులో 8 మంది నిందితులను నేడు(ఆదివారం) ఉదయం 8.30 గంటలకు అరెస్ట్‌ చూపించనున్నారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రెస్‌మీట్‌ ఏర్పాటు చేసి హత్య కేసు వివరాలు ఎస్పీ కిరణ్‌ ఖరే వెల్లడించనున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOTS FOR SALE

■ వరంగల్‌ మామునూర్‌ ఎయిర్‌ పోర్ట్‌కి కేవలం 5 కిలోమీటర్ల దూరంలో KUDA Approved Layout plots 6500/- గజం మాత్రమే EMI సౌకర్యం కలదు. సెల్‌: 9573689941 [WA-6560]

■ వరంగల్‌, హనుమకొండ పరిసర ప్రాంతాలలో ప్రభుత్వ ఆమోదిత కుడా లేఅవుట్‌ ప్లాట్లు తక్కువ ధరలో లభించును. బ్యాంకు లోన్‌ సౌకర్యం కలదు. సెల్‌: 9949774755. [WA-17495]

■ భువనగిరి నుండి 4kms, స్వర్ణగిరి టెంపుల్‌కి అతి దగ్గరలో 147 చ.గజాలు, E/F, GP లేఔట్‌, క్లియర్‌ టైటిల్‌తో అమ్మకానికి కలదు. ఫోన్‌: 9701230941 [HA-15144]

HOUSE FOR SALE

■ 45 చ॥గ॥ G+2 ఫర్నిషింగ్‌తో క్లియర్‌ టైటిల్‌ గలది. మెయిన్‌రోడ్‌కు దగ్గరలో ఎయిర్‌పోర్ట్‌ రోడ్‌, శుభనిపేట్‌, వరంగల్‌. Opp: రేనాల్డ్‌ స్కూల్‌ సంప్ర॥ 9391565095 / W: +18474431516. [WA-6552]

SERVICES

■ సిరి అసోసియేట్స్‌ హౌస్‌ మార్టిగేజ్‌ పర్సనల్‌ ఓపెన్‌ ప్లాట్స్‌ లోనుల, గుణాపెంక ఇల్లు హైసిబిల్‌ లేకున్న ఋణాలు ఇప్పించబడును 9666142226 [SCA25001599]

సెప్టిక్‌ ట్యాంక్‌ క్లీనర్‌

■ మీ యొక్క సెప్టిక్‌ ట్యాంక్స్‌ నిండినవా? నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్పర్‌ మిషన్‌ ద్వారా మీ సెప్టిక్‌ ట్యాంక్స్‌ క్లీన్‌ చేయబడును. సంప్ర॥ డి.యస్‌. రావు. సెల్‌: 9849145043 [W-1265054]

స్టార్‌ ఓల్డ్‌ ఏజ్‌ హోమ్‌ కేర్‌ సర్వీస్‌

■ స్టార్‌ ఓల్డ్‌ ఏజ్‌ హోమ్‌ / హోమ్‌ కేర్‌ సర్వీస్‌ 24 గం॥ 12 గం॥ వృద్ధులను, పెద్దవారిని, పేషంట్లను, చిన్న పిల్లలను చూసుకోవడానికి మీ ఇంటివద్దకే అనుభవం గల వర్కర్లను (స్త్రీ/పు) పంపించగలము. 8186926067, 8977263124 [W-1264133]

తాజా వార్తల కోసం లాగిన్‌ అవ్వండి www.sakshi.com

OLD AGE HOME

■ హనుమకొండ, వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత 10 సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాక్‌ అందుబాటులోకి తేవడం జరిగింది. సెల్‌: 9110551507, 7287998022. [SCA25001478]

బిర్యానీ పాయింట్‌ అమ్మబడును

■ WGL - ఖమ్మం మెయిన్‌రోడ్‌, పున్నేల్‌ X రోడ్‌ దగ్గర బాలాజీ MRCB బిర్యానీ, కర్రీ పాయింట్‌ అమ్మబడును. సంప్ర: సెల్‌: 9440761222. [SCA25001496]

రెస్టారెంట్‌ అమ్మబడును

■ WGL - ఖమ్మం మెయిన్‌రోడ్‌కి వాగ్దేవి ఇంజనీరింగ్‌ కాలేజీ Opp, బాలాజీ రెస్టారెంట్‌ ఫర్నీచర్‌తో అమ్మబడును. సెల్‌: 9440761222. [SCA25001497]

LOANS

■ శివలోన్స్‌: స్లాబు, పెంకటిల్లు, రేకుల కప్పు, టీపోజర్‌ లోన్స్‌, అన్ని రకాల వ్యాపారులకు లోన్స్‌, భవన నిర్మాణ కార్మికులకు Topup లోన్స్‌, సిబిల్‌ లేకున్న, సిబిల్‌ బ్యాడ్‌ వున్న లోన్స్‌ ఇవ్వబడును. వరంగల్‌ - 85228 25358 [SCA25001602]

BUSINESS SERVICES

■ మీ బంగారం మణప్పురం, ముత్తూట్‌, మార్వాడీ షాప్స్‌, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్‌ ధరకు కొనబడును. 9160077916 స్పాట్‌ క్యాష్‌ [HA-783070]

BUSINESS OFFER

■ మీరు లాభదాయకమైన వ్యాపారాన్ని ప్రారంభించండి, లేడీస్‌ శానిటరీ ప్యాడ్‌ బేబి డైపర్‌ మెషిన్‌, ప్లాస్టిక్‌ ఉద్యోగ్‌ స్థాపించండి, బైబ్యాక్‌ అగ్రిమెంట్‌తో (ప్రభుత్వంచే ఆమోదించబడినది) సంప్ర॥ 8376001873, 9643010487, 8376089771, 011-25920179 [DA-6239]

WANTED

■ Marketing/ Sales Executives. Natural, Organic Cold Pressed Cooking Oils & Foods / Grocery Products related. Exp: 0-2yrs. (Sal:8K-15K). Resumes send to Mail: veghannaturals@gmail.com (or) W.up to: 9919911016. VEGHAN NATURAL & BEVERAGES Pvt. Ltd, Rampur Indl Area, Hanamkonda. [WA-6559]

■ Universal కంపెనీకి వర్క్‌ చేయుటకు స్త్రీ/పు కావలెను. జీతం : 25,000 నుండి 30,000 వరకు సంపాదించుకోండి. అడ్రస్‌ వాట్సాప్‌ చేయండి. సెల్‌ : 95504 67459. [M-SCA25001809]

■ మీ ఇంటి వద్దనే ఉంటూ ఓల్డ్‌ రికార్డు చూసి, న్యూ రికార్డులు వ్రాయుటకు స్త్రీ, పురుష అభ్యర్థులు 12 మంది కావలెను. నెలకు జీతం : 12,000/-. ఫోన్‌ : 80084 01243. [V-6672]

■ ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను పిల్లలను చూసుటకు వర్కర్స్‌ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి, ఫుడ్‌ జీ : 20K. Ph: 8977639662, 8977639663 [SCA25001803]

4 లైన్ల క్లాసిఫైడ్‌ ప్రకటన రూ॥ 260/- అదనపు లైను రూ॥ 60/- మాత్రమే 5% GST అదనము

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకై సంప్రదించండి

హన్మకొండ : 9010144453
వరంగల్‌ : 9705748198
నర్సంపేట : 9553955722
జనగామ : 9951602871
మహబూబాబాద్‌ : 9010144453
పరకాల : 9010299096
జయశంకర్‌ భూపాలపల్లి : 9705748198

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్‌ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్‌ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్‌ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్‌ / డిపాజిట్‌ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అందరూ దూరమైన అభాగ్యురాలు

● ఆరేళ్ల క్రితం కూతురు.. మూడ్రోజుల క్రితం కుమారుడు మృతి
● పక్షవాతం వచ్చిన భార్యకు సేవచేయలేక భర్త ఆత్మహత్య



కూచన రవి(ఫైల్‌)

దుగ్గొండి: ఆరేళ్ల క్రితం కూతురు.. మూడు రోజుల క్రితం కుమారుడు మృతి చెందాడు.. పక్షవాతంతో మంచం పట్టిన తనకు సేవచేస్తున్న భర్త సైతం ఆత్మహత్య చేసుకున్నాడు. అచేతన స్థితిలో ఉన్న రాజ్యలక్ష్మి కన్నీరు మున్నీరుగా విలపిస్తోంది. ఈ ఘటన వరంగల్‌ జిల్లా దుగ్గొండి మండలం స్వామిరావుపల్లిలో శనివారం జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. స్వామిరావుపల్లికి చెందిన కూచన రవి(48)-రాజ్యలక్ష్మి దంపతులకు కూతురు శిరీష, కుమారుడు సాయికుమార్‌(23) సంతానం. రాజ్యలక్ష్మి 15 సంవత్సరాలుగా పక్షవాతంతో మంచం పట్టింది. ఆరు సంవత్సరాల క్రితం కూతురు శిరీష విద్యుత్‌ షాక్‌తో మృతి చెందింది. కుమారుడు సాయికుమార్‌ ఈనెల 16న ములుగు మండలం వెంకటేశ్వరపల్లిలో బంధువుల పెళ్లికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ ఈనెల 19న మృతి చెందాడు. 20న తేదీన అంత్యక్రియలు పూర్తయ్యాయి. భార్యకు అన్నీతానై సపర్యలు చేస్తున్న రవి ఎవరితోనూ మాట్లాడకుండా మౌనంగా ఉన్నాడు. ఈ క్రమంలో 21న కుమారుడి మూడొద్దుల కార్యక్రమం ఉండగా.. ఉదయాన్నే బహిర్భూమికని వెళ్లి రవి తిరిగి రాలేదు. దీంతో అతడి తమ్ముళ్లు ఆచూకీ కోసం వెతకగా ఊరి చివర పురుగుల మందు తాగి పడి ఉన్నాడు. చికిత్స నిమిత్తం వరంగల్‌ ఎంజీఎంకు ఆస్పత్రికి తరలించగా శనివారం తెల్లవారుజామున మృతి చెందాడు. మృతుడి సోదరుడు కూచన కుమారస్వామి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు.

ఎమ్మెల్సీగా బీసీ అభ్యర్థులను గెలిపించండి

● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌ గౌడ్‌



సమావేశంలో మాట్లాడుతున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్‌

నెహ్రూసెంటర్‌ : ఆత్మగౌరవం, రాజ్యాధికారం కోసం ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను గెలిపించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్‌ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజకీయ పార్టీలన్నీ ఉపాధ్యాయ, పట్టభద్రుల అభ్యర్థులుగా అగ్రవర్ణాలకే టికెట్లు ఇచ్చి బీసీలను రాజకీయంగా అణగదొక్కాలని చూస్తున్నాయని విమర్శించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి, బీసీ సామాజిక వర్గానికి చెందిన పూల రవీందర్‌ను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి బీసీ ఐక్యతను చాటాలని కోరారు. అత్యధిక శాతం బీసీ ఉపాధ్యాయులే కీలకంగా ఉన్నారని, ఎమ్మెల్సీగా బీసీ అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పుతాయని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యతతో రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలన్నారు. బీసీలు ఎమ్మెల్సీ ఎన్నికల ద్వారా సత్తాచాటాలన్నారు. సమావేశంలో శ్రీనివాస్‌, తాటికొండ విక్రమ్‌గౌడ్‌, చెన్నూరు విజయలక్ష్మి, జిల్లా అధ్యక్షుడు గుండగాని వేణు, ఎం. భూపతి, ఉపేంద్ర, సాయికుమార్‌, కుమార్‌, నరేశ్‌, యాకేశ్‌, తదితరులు పాల్గొన్నారు.

పెళ్లి పత్రికలు పంచేందుకు వెళ్తుండగా..

బైక్‌ను ఢీకొన్న కారు..

● ఇద్దరు యువకుల దుర్మరణం
● నేడు జరగాల్సిన సోదరి వివాహం వాయిదా





చైతన్య , ఎర్ర అఖిల్‌ మృతదేహాలు



ప్రమాదకారకుడు గోలమర్రి అజిత్‌

హసన్‌పర్తి: సోదరి పెళ్లి పత్రికలు పంచేందుకు స్నేహితుడితో కలిసి బైక్‌పై వెళ్తుండగా వెనుక నుంచి కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. యాదాద్రి-ఆరెపల్లి జాతీయ రహదారిపై రెడ్డిపురం క్రాస్‌ వద్ద శనివారం ఈ దుర్ఘటన జరిగింది. పోలీస్‌ ఇన్‌స్పెక్టర్‌ ఎస్‌.రవి కుమార్‌ కథనం ప్రకారం.. పెద్దపల్లి జిల్లా రామగిరికి చెందిన గద్దం చైతన్య(28), వరంగల్‌ నగరం కరీమాబాద్‌కు చెందిన ఎర్ర అఖిల్‌(28)లు ఓ ప్రైవేట్‌ ఫైనాన్స్‌ యాప్‌ కంపెనీలో పనిచేస్తున్నారు. ఆదివారం కరీమాబాద్‌లో అఖిల్‌ సోదరి దివ్య వివాహం జరగనుంది. బంధువులు, స్నేహితులకు పెళ్లి పత్రికలు పంచడానికి అఖిల్‌, చైతన్య కలిసి బైక్‌పై యాదాద్రి-ఆరెపల్లి జాతీయ రహదారి మీదుగా హనుమకొండ వైపునకు బయలుదేరారు. రెడ్డిపురం వద్ద వీరి బైక్‌ను వెనుకవైపు నుంచి వస్తున్న కారు ఢీకొట్టింది. దీంతో ఇద్దరూ బైక్‌పై నుంచి ఎగిరిపడి పడ్డారు. తలలకు బలమైన గాయాలై అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు.

పెళ్లింట విషాదం..

ఈ ఘటనతో పెళ్లింట విషాదం నెలకొంది. సమాచారం అందుకున్న కుటుంబసభ్యులు హుటాహుటిన ఘటనస్థలానికి చేరుకున్నారు. కాకతీయ యూనివర్సిటీ పోలీస్‌ ఇన్‌స్పెక్టర్‌ ఎస్‌.రవికుమార్‌, ఎస్సై రవీందర్‌ సంఘటన స్థలాన్ని చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతదేహాలను పోస్టుమార్టమ్‌ నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. ఈ సంఘటనతో పెళ్లిని వాయిదా వేసినట్లు సమాచారం. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌ ఇన్‌స్పెక్టర్‌ రవికుమార్‌ తెలిపారు.

ప్రమాదకారకుడి అరెస్ట్‌,రిమాండ్‌..

మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఘటనకు కారకుడైన గోలమర్రి అజిత్‌ను అరెస్ట్‌ చేసి రిమాండ్‌కు పంపినట్లు పోలీస్‌ ఇన్‌స్పెక్టర్‌ ఎస్‌.రవి కుమార్‌ తెలిపారు. మద్యం మత్తులో కారు నడపడంతో ఈ ప్రమాదం జరిగినట్లు చెప్పారు.

పబ్లిక్‌ గార్డెన్‌లో చికెన్‌ మేళా



చికెన్‌ వడ్డిస్తున్న నిర్వాహకులు

హన్మకొండ చౌరస్తా: బర్డ్‌ఫ్లూ పై అపోహలు తొలగించేందు నెక్‌, వెన్‌కాబ్‌ ఆధ్వర్యంలో శనివారం హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లో చికెన్‌ మేళా నిర్వహించారు. దాదాపు 200 క్వింటాళ్ల చికెన్‌ కర్రీ, ఫ్రైతోపాటు, రెండు వేల గుడ్లతో భోజనం ఏర్పాటు చేశారు. 70 డిగ్రీల వేడిలో చికెన్‌ను ఉడికిస్తే ఎలాంటి వైరస్‌ అయినా చనిపోతుందని, ఇతర రాష్ట్రాల్లో బర్డ్‌ఫ్లూ సోకిందని, మన రాష్ట్రంలో ఎలాంటి వైరస్‌ లేదని వెన్‌కాబ్‌ వరంగల్‌ బ్రాంచ్‌ మేనేజర్‌ బి. వెంకటేష్‌ తెలిపారు. కార్యక్రమంలో మార్కెటింగ్‌ మేనేజర్‌ కనకం రాజు, పీబీసీఏ ఆఫీసర్‌ రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.